

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

ఆదివారం 07, జూలై 2024 పేజీలు: 04

# మా గోడు ఎవరికి చెప్పుకోవాలి సార్..

- అయ్యా.. దండం పెడతా న్యాయం చేయండి
- ఉన్న ప్లాటు.. గూడు.. కబ్జాల కోరు?
- ఈ బస్తీకి నా భార్య కౌన్సిలర్.. నేను ఇలానే చేస్తా.. ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకో?
- బాధితుల గోడు..





ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ జులై 6:

**అచ్చంపేట పట్టణంలోని** ఇందిరానగర్ కాలనీలో గత 50సంవత్సరాల ఆనాడు కాంగ్రెస్ పార్టీలో ఇందిరమ్మ ఇచ్చిన ప్లాట్లలో నివాసం ఉంటున్న అని బాధితురాలు శంబమ్మ భర్త పెద్ద మతయ్యలకు ఎనిమిది మంది ఆడపిల్లలు ఉన్నారు. రెక్క ఆడితే గాని డొక్కాడని ఆ కుటుంబానికి పెద్దది కైనా శబమ్మ 8 మంది ఆడ పిల్లలకు మిగతా 2లో..



# అవిశ్వాస తీర్మానంలో నెగ్గి..

- మున్సిపల్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసి.. చైర్మన్ పీఠం దక్కించుకున్న గార్లపాటి శ్రీనివాసులు
- అచ్చంపేటలో హోరెత్తిన సంబరాలు

2లో..




# బాధ్యత ఎవరిది?

## వాటి నుంచి చిన్నపిల్లలకు రక్షణేది?

### మాకు సంబంధం లేదంటున్న అధికారులు

పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 6:

**మండలంలోని గ్రామాలలో** వీధి కుక్కలు విపరీతంగా పెరిగి చిన్నపిల్లలను టార్గెట్ చేసి పీక్కథింటున్నాయి. రోడ్డు మీద ఓటరుగా కనపడితే చాలు వెంటేనే దాడి చేస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో అయితే చిన్న పిల్లలు వీటి వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంత జరుగుతున్నా అధికారులు ఏం చేస్తున్నారు? అసలు ఎందుకు పట్టించుకుంటాలేరు? పసి పిల్లల ప్రాణాలతో ఎందుకు ఈ చలగాటం? ప్రభుత్వ చర్యలు ఏవి? మండల అధికారులు మాకు సంబంధం లేదు అని ఎందుకు చేతులు దులుపుకుంటున్నారు? అని సామాన్య ప్రజలు గ్రామాల్లో బోరుమంటున్నారు. గ్రామాల్లో చిన్న పిల్లలపై వీదికుక్కలు దాడిచేసి ప్రాణాలు తీస్తుంటే ప్రభుత్వం ఇంతవరకు ఏ నిర్ణయం తీసుకోకపోవటం, దీని గురించి ఎక్కడ మాట్లాడకపోవడం చాలా బాధ కరమైన విషయం అని, వీదికుక్కల వల్ల బలి అయిన చిన్న పిల్లల తల్లిదండ్రుల కంటి శోకానికి మిగతా 2లో..



## మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు ఆహ్వానించి మీడియాను అవమానపరిచిన కమిషనర్ కమిషనర్ శ్యాంసుందర్ తీరు పట్ల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా బహిష్కరణ

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్న్యూస్)-చారకొండ వెంకటేష్, జూలై 6:**

అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా శనివారం అచ్చంపేట పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయానికి పిలిపించి... దాదాపు రెండు గంటల వరకు ఎవరితో మాట్లాడకుండా అవమానించిన కమిషనర్ శ్యాంసుందర్ తీరుపై అచ్చంపేట ఫ్రంట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నిరసన తో పాటు బహిష్కరణ చేశారు. విలేకరులు అంటే గౌరవం లేకుండా అమర్యాదగా కమిషనర్ శ్యాంసుందర్ ప్రవర్తించడం పట్ల జర్నలిస్టులు తీవ్రస్థాయిలో కమిషనర్ తిరుపై నిరసన వ్యక్తం చేశారు. చైర్మన్ ఎన్నిక సందర్భంగా తమ బిజీలో ఉన్నట్లుగా చూసి చూడకుండా విలేకరులను అవమాన పరచడంపై అచ్చంపేట మీడియా మున్సిపల్ కార్యాలయం నుండి బయటకు వెళ్లిపోయి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని పత్రికల పేపర్స్, టివి చానల్స్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు గొప్ప వరం

### - బాధిత కుటుంబానికి 2లక్షల 50వేల చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జులై 06:**

పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప వరమని, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పికెట్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మారేడ్ పల్లి నివాసులైన కనకయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుటకు ఆర్థిక సోమత లేకపోవడంతో, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ ను సంప్రదించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం, రెండు లక్షల 50 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించి, ఎల్ఓసి పత్రాలను కనకయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శ్రీ గణేష్ అందజేశారు. పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని, బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు ధన్యవాదాలు తెలిపారు.

# మా గోడు ఎవరికి చెప్పుకోవాలి సార్..



(మొదటిపేజీ తరువాయి..)

పెళ్లిళ్లు చేసి ఒక ఇంటికిచ్చింది. తనకిచ్చిన ప్లాటులో నా కూతురు హుస్సేనమ్మ తన భర్తతో ఉంటుంది. గూడు లేక ప్రభుత్వం కల్పించిన ప్లాట్లు పూరి గుడిసె వేసుకొని జీవితం వెళ్లదీసుకుంటు న్నామని బాధితురాలు నేటి ఫోకస్ న్యూస్తో శనివారం తెలిపారు. శుక్రవారం ఇంద్ర నగర్ ఏడో వార్డుకు చెందిన కౌన్సిలర్ భర్త రాఘవులు కుటుంబుకులతో నా అల్లుడు పర్రే సత్యం నా కూతురు హుస్సేనమ్మలపై దాడి చేసి ఉన్న ఊరు గుడిసెలు జెసిపి యంత్రంతో నేలమట్టం చేశారని బాధితులు బోరున విలపిస్తూ తెలిపారు. ఇట్టి విషయంపై మాకు న్యాయం చేయండి అంటూ సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని దాడికి గురి అయిన సత్యం, హుస్సేనమ్మలు తెలిపారు. తప్పుడు పత్రాలు కౌన్సిలర్ భర్త రాఘవులు సృష్టించుకుని చదువురాని మాకు మాయమాటలు చెప్పి తెల్ల కాగితం మీద సంతకం చేయించుకొని మమ్మల్ని ఈరోజు రోడ్డుపాలు చేశారంటూ ఆరోపిస్తున్నారు. అయ్యా సారూ.... ఈ కడుపేద ఆడదిక్కున్న మమ్మల్ని ఆదుకొని న్యాయం చేయాలని వేడుకుంటున్నాము. శనివారం మున్సిపల్ కార్యాలయం కు బాధితులు వెళ్లగా నిర్లక్షకు సమాధానాలతో కమిషనర్ బయటకి వెళ్లండి అంటూ మాపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇట్టి విషయంపై పూర్తిస్థాయిలో విచారణ చేసి మాకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నాము సార్. నా సంతానం మొత్తం ఎనిమిది మంది ఆడపిల్లలు ఉండడమేనా నేను చేసుకున్న పాపం అంటూ ఆ వృద్ధురాలు ఆవేదన వెలిబుచ్చారు. చుట్టుపక్కల వారు వారికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

# గ్రామాల్లో వీధి కుక్కల బాధ్యత ఎవరిది?

(మొదటిపేజీ తరువాయి..)

ఈ ప్రభుత్వంతో పాటు అధికారుల నిర్లక్ష్యం అని గ్రామాల్లో ప్రజలు మాట్లాడుకుంటున్నారు. మండల అధికారుల దృష్టికి తీసుకెళ్తే మాకు సంబంధం లేదంటూ గవర్నమెంట్ మాకు ఎటువంటి టోల్ ఫ్రీ నెంబర్ ఇవ్వలేదని, చిన్నపిల్లల పరిస్థితి గురించి మాకు సంబంధం లేదని గవర్నమెంట్ మాకు ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేదని,ఒకవేళ ఆదేశాలు ఇస్తే మాత్రం ఆలోచిస్తామని మండల అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. గ్రామాల్లోని వీధులలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ మాకు ఎదురులేదంటూ ఒంటరిగా కనపడిన చిన్న పిల్లలపై దాడి చేసి, చెట్లల్లకు వీడ్చుకెళ్ళి చంపుతున్నాయి. వీధి కుక్కల తీరుపై చిన్న పిల్లలపై ఇంత జరుగుతున్న దీనిని పట్టించుకోని అధి కారం ఈ ప్రభుత్వానికి ఎందుకని,అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని చిన్నపిల్లలను దాడి చేసిన తల్లిదండ్రులు ఆవేదనతో బాధను వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో వీధి కుక్కల నుండి చిన్నపిల్లలకు, ప్రజల కు రక్షణ కరువైంది. తల్లిదండ్రుల పక్కన ఉన్న కూడా చిన్న పిల్లలను వదలకుండా వెంటాడి వేటాడుతున్నాయి ఈ వీదికుక్కలు. ఈ వీది కుక్కలను మరి ఎలా అంతం చేయడం? ఎవరిది ఈ బాధ్యత? ఈ బాధ్యత ఎవరు తీసుకోవాలి? మండలాధికారులు ఎందుకు చేతులు దులు పుతున్నారు? కుక్కలతో దాడి జరగబడ్డ చిన్నపిల్లల పరిస్థితి, వాటి వల్ల చనిపోయిన పిల్లలు, తల్లిదండ్రుల ఘోష, కన్నీటి శోఖానికి కారకులెవరు? గ్రామాల్లో ఇప్పుడు గ్రామ రక్షణకై, సమస్యలపై చెప్పుకోవడానికి సర్పంచులు లేకపోవడం అధికారులు పట్టించుకోకపోవడం స్పెషల్ అధికారి ఉన్నా లేనట్టుగా, గ్రామాల్లోకి రాకపోవడం, గ్రామ సమస్యలపై పట్టించుకోకపోవడం, అసలు ఎవరికి చెప్పుకోవాలి. బయటికి వస్తే వీధి కుక్కలు ఎప్పుడు ఎక్కడ ఎలా దాడి చేస్తాయో బిక్కుమంటున్నా పిల్లల తల్లిదండ్రులు ఇప్పటికైనా అధి కారులు పట్టించుకోవాలని గ్రామాల్లో విపరీతంగా పెరిగిన వీధి కుక్కల ను పట్టుకోవాలని గ్రామంలో వేదిక లేకుండా చేయాలని గ్రామీణ ప్రాంతాలు ప్రజలు కోరుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజాప్రతినిధులు లేకపోవడం ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాకపోవడం అధికారులకు చెప్తే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం ఇవన్నీటిని గ్రామీణ ప్రాంతాల సమస్యలపై జిల్లా అధికారులు వెంటనే స్పందించి గ్రామీణ ప్రాంతాలపై ఉన్న సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తూ ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా మండల గ్రామీణ అధికారులను సస్పెండ్ చేయాలని ప్రజలందరూ డిమాండ్ చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలో పెరుగుతున్న వీధి కుక్కల భారీ నుండి రక్షించాలని ఇకపై ఎటువంటి పసిపిల్లలపై దాడి జరగకుండా చూడాలని అధికారులను గ్రామాల్లోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# అవిశ్వాస తీర్మానంలో నెగ్గి..

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)- చారకొండ వెంకటేష్ జులై 6:**



పురపాలక చైర్మన్గా బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నరసింహ గౌడ్ పదవి కాలం ముగియకముందే కాంగ్రెస్ పార్టీ నుండి అవిశ్వాస తీర్మానం పెట్టడం జరిగింది. ఆ అవిశ్వాస తీర్మానంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లా మెజార్టీ పెరగడంతో కొన్ని రోజులపాటు చైర్మన్ పదవి వాయిదా వేయడం జరిగింది. శనివారం అచ్చంపేట పట్టణంలోని నగర పురపాలక కార్యాలయంలో చైర్మన్ పదవి రేస్లో గార్లపాటి శ్రీనివాస్ ను ముందుగా ఒకటో వార్డు కౌన్సిలర్ గౌరీ శంకర్ చైర్మన్ కావాలని మద్దతు తెలుపగా,అందుకు 14 మంది కౌన్సిలర్లు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అందుకు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతి లేపి మద్దతు ప్రకటించారు. గార్లపాటి శ్రీనివాసులు పురపాలక చైర్మన్గా ప్రతి ఒక్కరు ఎన్నుకోవడం పట్ల ఎన్నికల అధికారి ఆర్డీవో కే. మాధవి ధ్రువీకరించి అధికారిక ధృవీకరణ పత్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తో కలిసి నూతనంగా చైర్మన్ బాధ్యతలు చేపట్టిన గార్లపాటి శ్రీనివాసులకు అధికార పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా కాంగ్రెస్ పార్టీ నుండి చైర్మన్గా ఎన్నికైన గారపాటి శ్రీనివాస్ కు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అభినందనలు తెలిపారు. చైర్మన్గా ఎన్నికైన శ్రీనివాసులు కు అచ్చంపేట కౌన్సిలర్లు, పట్టణ ప్రజలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. అచ్చంపేట ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్ద ఎత్తున నూతనంగా ఎన్నికైన పురపాలక చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులకు పూల బొక్కెనలు ఇచ్చి శాలువలతో సన్మానించారు. శనివారం పట్టణంలోని పురపాలక కార్యాలయం ముందు పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పురపాలక చైర్మన్ మాట్లాడుతూ.... నాపైన పెట్టిన బాధ్యతలను పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు.



# తప్పులు చేసి శుద్ధపూసలా మాట్లాడుతున్నారా?



- మతిభ్రమించి మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి
- దేశంలో రాజకీయ వ్యభిచారానికి తెరలేపిన ఘనత కేసీఆర్‌దే..
- ఉద్యమకారుల హృదయాలను గాయపరిచింది కేసీఆర్ ప్రభుత్వ కదా..?

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)–చారకొండ వెంకటేష్, జులై 6:**

పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలను తప్పుదోవ పట్టించడంతోపాటు తప్పుచేసి శుద్దపూసల మాట్లాడుతున్నది టిఆర్ఎస్ పార్టీ నాయకులు కారా అని ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్యేలు ముక్తకంఠంతో ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలపై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అసత్యపు ఆరోపణలు చేయడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. భారతదేశ రాజ్యాంగం కాంగ్రెస్ పార్టీ వల్లే పరిరక్షించబడుతుందని ఎమ్మెల్యేలు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల రాజేశ్వర్రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, ఏఐసీసీ సెక్రెటరీ సంపత్ కుమార్ అన్నారు. శనివారం అచ్చంపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..... మాజీమంత్రి నిరంజన్ రెడ్డి తన స్థాయిని మరిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, రాహుల్ గాంధీ పై గత కొన్ని రోజులుగా అసత్య ఆరోపణలు చేస్తూ తప్పుదోవ పట్టిస్తున్నాడని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు మండిపడ్డారు, ఇలాగే కొనసాగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. నిరంజన్ రెడ్డి నీకు తీహార్ జైలు కాయం మన్నారు. వనపర్తి ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన సిగ్గు లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ లపై ఆరోపణలు చేయడం తగదని మండిపడ్డారు.

**మతిభ్రమించి మాట్లాడుతున్న నిరంజన్ రెడ్డి: ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ**

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తన స్థాయిని మించీ మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. కెసిఆర్ గత పది సంవత్సరాల పాలనలో రైతు రుణమాఫీ అమలుపై సూటిగా ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులపై మీకు హక్కు లేదని ఫైర్ అయ్యారు. పది సంవత్సరాల కాలంలో అభివృద్ధికి ఆమడ దూరంగా ఉండడంవల్లనే ప్రజలు మిమ్మల్ని చీదరించుకున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడు నెలలలో చేస్తున్న అభివృద్ధికి ప్రజలు ఆకర్షితులైనందుననే కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు ప్రవాహంలో కొనసాగుతున్నాయని అన్నారు. ఏడు నెలల కాంగ్రెస్ పాలనలో మూడు నెలలు ఎలక్షన్ కోడిపోక రెండు నెలల అతి తక్కువ కాలంలోనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నందున మతిస్థిమితం తప్పి మీరు అవాకుల సేవకులు పేలుతున్నారని, మీ పది సంవత్సరాల కాలంలో ప్రశ్నించే గొంతును నొక్కారని ధర్నా చౌక్ నెత్తివేసారని తప్పుడు కేసులు బనాయిస్తూ నియంతృత్వపు పోకడలువయ్యారని అద్వని అధికార దుర్వినియోగానికి పాల్పడినందుననే వచ్చిన ప్రజా వ్యతిరేకతలో ప్రజల ఈసడింపుకు మీరు మీ పార్టీ కొట్టుకుపోయారని అన్నారు. నిరంజన్ రెడ్డి తన స్థాయిని మరిచి పదేపదే రెండు అంశాలపై నిరాధారమైన తప్పుడు ఆరోపణలు చేయడం, రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై అభాస పాలు చేయడానికి మేమంతా ముక్కు ఉమ్మడిగా ఖండిస్తున్నామని ఆయన ఘాటుగా అన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న కేసీఆర్ బిజెపి ప్రభుత్వాలు విభజన చట్టపు సమస్యలను గాలికి వదిలి పరిష్కరించకుండా, ఆంధ్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రగతి భవన్ పిలిచి చీకటి ఒప్పందాలు చేసుకున్నారు తప్ప ఏ అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు సంగమేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా టీఎంసీల కొద్ది నీళ్లు ఆంధ్ర వాళ్ళు గీసుకుపోతుంటే కెసిఆర్ ఏమి చేశారని, భద్రాచలం లో 6 గ్రామాలు ఆంధ్రాలో కలిస్తే నాడు మీ కెసిఆర్ ఏమి చేశారని ప్రశ్నించారు. భారతదేశంలో రాజ్యాంగ స్ఫూర్తి కాంగ్రెస్ పార్టీ వల్లే పరిరక్షించబడుతుందని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీపై నోరు జారి తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రతిఘటన తప్పదని హుందా రాజకీయాలు చేయాలంటూ హెచ్చరించారు లేదంటే ప్రత్యక్ష చర్యలకు వెనకాడ బొమ్మని తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

**టిఆర్ఎస్ వ్యభిచార పార్టీ.. కాలం చెల్లిన పార్టీ టిఆర్ఎస్: ఈర్ల శంకర్ (షాద్నగర్ ఎమ్మెల్యే)**

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సిగ్గులేకుండా కాంగ్రెస్ పార్టీని అవహేళన చేస్తూ అసత్యపు ప్రచారాలతో తప్పుడు ఆరోపణలు చేయడానికి ఖండిస్తున్నామని అన్నారు. విభజన చట్టపు అమలు చేయాలని 10 సంవత్సరాలు ప్రజలు అవకాశం ఇస్తే కెసిఆర్ వాటిని పరిష్కరించకుండా ఆంధ్ర ముఖ్యమంత్రితో అలింగనాలు చేసుకుంటూ ప్రగతి భవన్ కు పిలిచి చీకటి ఒప్పందాలు చేసుకున్నప్పుడే తెలంగాణ ఉద్యమకారుల హృదయాలు గాయపడ్డాయని కెసిఆర్ కుటుంబ పాలన అధికార దుర్వినియోగానికి పాటుపడ్డది నిజం కాదా మీరు ఆచరించింది దుర్మార్గం కాదని ప్రశ్నించారు. విభజన చట్టంలోని సమస్యలను పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహృద్భావ చర్చలు జరుపుతుంటే ప్రగతి భవన్ అపవిత్రమైందని ఆరోపణ చేయడం మీ నీతిమాలిన రాజకీయానికి పరాకాష్టాన్ని అన్నారు. నీ నాలుక తెగ కోస్తా అన్న తలసాని మరియు నాయిని నరసింహారెడ్డి పై లాఠీతో విరుచుకుపడ్డ నాయకులను కెసిఆర్ టిఆర్ఎస్ లోకి చేర్చుకోలేదా అని ప్రశ్నిస్తూ కాంగ్రెస్ పార్టీ అతి తక్కువ కాలంలోనే చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులైన వారు కాంగ్రెస్ పార్టీలోకి ప్రవాహంలో వచ్చి చేరుతున్నారని అన్నారు. పార్టీ ఫిరాయింపులపై ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడుతుండారని మన ఎంపీ ఎలక్షన్లలో ఒక్క ఎంపీ సీటు కూడా డిపాజిట్ మీ పార్టీకి రాలేదని సాగునీరు నిరుద్యోగం డీఎస్సీ నోటిఫికేషన్ లాంటి అన్ని రంగాలలో దగా చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా కెసిఆర్ మార్చారని ఇవన్నీ మర్చి నిరంజన్ రెడ్డి ప్రతిభ్రమించి మాట్లాడుతున్నాడని దీనిని మేమంతా ముక్తకంఠంగా ఖండిస్తున్నామన్నారు.

**అనుచిత వ్యాఖ్యలు మానకుంటే తగువిధంగా బుద్ధికి చెప్తాం: కూచికుల రాజేశ్వర్ రెడ్డి (నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే)**

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, నాటి విభజన చట్టపు ఒప్పందం ప్రకారంగానే నేడు సీఎం రేవంత్ రెడ్డి , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిష్కార దిశగా చర్చలు జరుపుతుండగాని నిరంజన్ రెడ్డి తప్పు పట్టడానికి ఖండిస్తున్నామని అన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు కట్టుబడి మీరంతా ఇంట్లో విశ్రాంతి తీసుకోవాలని అలా కాకుండా తెలంగాణ అభివృద్ధిపై కాంగ్రెస్ పార్టీ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే మేమే నేరుగా రంగంలోకి దిగి మీకు తగురీతిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, ఉప్పునుంతల కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరెడ్డి, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాబుజి జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా చేపట్టాలి

- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాబూజీ 38వ వర్ధంతి

**ఫోకస్ న్యూస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 06:**

27 సంవత్సరాల పిన్న వయసులోనే బీహార్ రాష్ట్రం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై, కేంద్రంలో అనేక శాఖలకు మంత్రిగా పనిచేసే, ఎన్నో చట్టాలను పార్ల మెంట్లో పొందుపరిచిన, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆయన పోరాటం చిరస్మరణీయమని, ఎమ్మార్పీఎస్ కంటోన్మెంట్ ఇన్ చార్జి ఇటుకే శ్రీ కిషన్ మాదిగ అన్నారు. నియోజకవర్గంలోని బాలంరాయి చౌరస్తా, కంటోన్మెంట్ వర్క్ షాపు ఎదురుగా ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇటుక శ్రీ కిషన్ మాదిగ మాట్లాడుతూ... కేంద్రంలో అనేక సంస్కరణాలకు చట్టాలను చేశారని, బాబు జగజీవన్ రామ్ ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఎమ్మార్పీఎస్ ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ ఇన్ చార్జి మంద మధుకర్ మాదిగ, రాకేష్ మాదిగ లు మాట్లాడుతూ... జగజీవన్ రామ్ జయంతి తో పాటు వర్ధంతిని కూడా అధికారికంగా జరపాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా నియోజకవర్గంలోని అన్న నగర్ ఆటో స్టాండ్ యూనియన్ నాయకులు బాబూజీకి పూలమాలతో ఘనంగా నివాళులర్పించి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షుడు బ్యాగారి నరసింహ, మధు కొమ్ముల, రాజేష్, సూరి పాల్గొన్నారు.



## బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయుడుని సన్మానిస్తున్న సంఘ సేవకులు రాగిరి మోహన్ రెడ్డి

**నాచారం, (నేటి ఫోకస్‌న్యూస్)–జూలై 6:**

నాచారం ఎర్రకుంట ప్రభుత్వ పాఠశాలలో 12 సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన చిన్నపంతులు లక్ష్మన్ బదిలీపై వెళుతున్న సందర్భంగా అతనికి వీడ్కోలు తెలుపుతు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ తుంగతిరుపతి సంఘ సేవకులు రాగిరి మోహన్ రెడ్డి, బస్తీ పెద్దలు నక్కనాగేశ్వర్ రావు,చిలుక శంకర్,జంగం అశోక్,సుంచు వాసువ రావు, బల్జాబాల్, శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడి స్కూల్ టీచర్ ఎన్.పుష్పలత తదితరులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అనేక చట్టాలను అమలు చేసిన గొప్ప నేత బాబూజీ

- బాబుజి ఒక కులానికి చెందిన వాడు కాదు దేశ నాయకుడు
- బాబుజికి నివాళులర్పిస్తున్న గజ్జల నాగేష్, బోర్గి సంజీవ్, రాజేందర్ తదితరులు




**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జులై 06:**

ఆర్టికల్ 17 ప్రకారం పార్లమెంటులో రిజర్వేషన్ బిల్లు అమలు కావడానికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎంతో కృషి చేశారని, తెలంగాణ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుడు గజ్జల నాగేష్ అన్నారు. శనివారం నాడు కంటోన్మెంట్ నియోజకవర్గం 4వ వార్డు పికెట్ లోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జల నాగేష్, పోలీస్ ఉద్యమకారుడు సంజీవ్, బహుజన ముక్త పార్టీ కంటోన్మెంట్ ఇన్చార్జి రాజేందర్, వివిధ పార్టీల నేతలు హాజరై, బాబుజికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గజ్జల నాగేష్ మాట్లాడుతూ... భారత స్వతంత్ర సమరయోధుడిగా సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో భారతదేశానికి విశేష సేవలు అందించిన, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశం కోసం ఎంతో పోరాటం చేశారని తెలిపారు. బాబుజి దేశ నాయకుడని ఆయన ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు.

**మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి..: పోలీస్ ఉద్యమకారుడు బోర్గి సంజీవ్**

మహనీయుల జయంతి వర్ధంతిలకు ప్రతి ఒక్కరు పాల్గొని వారిని గుర్తు చేసుకోవాలని, తెలంగాణ పోలీస్ ఉద్యమకారుడు బోర్గి సంజీవ్ అన్నారు. నియోజకవర్గంలోని బాబూజీ 38వ వర్ధంతి వేడుకలలో ఆయన పాల్గొని మహనీయునికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ... మాజీ ఉప ప్రధానిగా ఉండి 50 సంవత్సరాలు అనేక శాఖలకు కేంద్రమంత్రిగా పనిచేసి, అనేక చట్టాలను అమలు చేసిన, గొప్ప నేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. అలాంటి గొప్ప మహనీయుని ఒక కులానికి చెందిన వాడని జయంతి వర్ధంతి వేడుకలలో పాల్గొనక పోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రతి ఒక్కరు మహనీయులను స్మరించుకోవాలని వారి పోరాటాన్ని నేటి విద్యార్థులకు తెలుపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రావుల సతీష్, ఎమ్మార్పీఎస్ నాయకుడు రొట్టెల సునీల్, గంగారం ఆనంద్, సాయి, జోడి బ్రదర్స్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి హర్షిక కళ్యాణ మహోత్సవం

**– ఈటెల, ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్ రెడ్డి, శ్రీ గణేష్‌లకు ఆహ్వానం అందజేసిన నాయకులు**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 06:**

శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం అమ్మవారి హర్షిక కళ్యాణ మహోత్సవంని మంగళవారం నాడు అత్యంత వైభవంగా నిర్వహించబడుతుందని, ఆలయ అధ్యక్షులు డి.వై సుదర్శన్ తెలిపారు. మంగళవారం నాడు జరిగే కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని, మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్, మల్కాజ్ గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్, టిడిపి కంటోన్మెంట్ ఇన్చార్జి గండి పద్మావతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముప్పిడి మధుకర్ లకు ఆహ్వాన పత్రికను, ఆలయ అధ్యక్షుడు సుదర్శన్, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్ రావు, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ కార్యదర్శి ప్రతాప్, టిడిపి సిటీ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, చంద్రశేఖర్ లు, నేతలను మర్యాదపూర్వకంగా కలిసి ముఖ్య అతిథులను ఆహ్వానించారు. అమ్మవారి కళ్యాణ మహోత్సవానికి వస్తామని నేతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 9.7.2024 నాడు మంగళవారం ఉదయం 6 గంటలకు గణపతి హోమం, అమ్మవారికి అభిషేకం, అలంకరణ జరుగుతుందని తెలిపారు. భక్తులకు అన్ని ఏర్పాట్లను కల్పించామని చెప్పారు. ఈ కార్యక్రమం టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# మైనారిటీ క్రిస్టియన్లకు అవకాశం కల్పించాలి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

మైనారిటీ క్రిస్టియన్లకు ప్రత్యక్ష ఎన్నికల తో పాటు నామినేటెడ్ పదవుల్లోనూ అవకాశం కల్పిం చాలని క్రైస్తవ నేత పిడి కళానందం (బాబు) కోరారు. గత ప్రభుత్వం మైనారిటీ క్రిస్టియన్లను పూర్తిగా విస్మరించి రాజకీయంగా ఎలాంటి అవకాశాలు కల్పించలేదని వాపోయారు. సెక్యులర్ పార్టీగా చెప్పుకొనే కాంగ్రెస్ పార్టీ సైతం ఆ దిశగా అడుగులు వేయకపోవడం విచారకరమన్నారు. ప్రత్యక్ష ఎన్నికలతో పాటుగా నామినేటెడ్ పదవుల్లోనూ తమ వర్గాలకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రెండు రోజుల క్రితం ప్రకటించిన వనపర్తి మార్కెట్ కమిటీ నియామకాల్లోనూ మైనారిటీ క్రిస్టియన్లకు కనీస అవకాశం ఇవ్వకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇకనుంచైనా నామినేటెడ్ పదవుల్లో, ప్రత్యక్ష ఎన్నికల్లో మైనారిటీ క్రైస్తవులకు సముచిత స్థానం కల్పించాలని క్రైస్తవ సంఘం ప్రతినిధులు ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాయని చెప్పారు.



# భరతమాత గర్వించదగే ముద్దుబిడ్డ బాబు జగ్జీవన్ రామ్

- అంబేద్కర్ విగ్రహ కమిటీ అడ్వైజర్ గుంగూర్ అశోక్

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**

భారతదేశ తొలి దళిత ఉప ప్రధాని, సంఘ సంస్కర్త, దళితుల ఆరాధ్య దైవం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన వ్యక్తి మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నాచారంలో అంబేద్కర్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఆ మహానుభావుడి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ అడ్వైజర్ గొంగూర్ అశోక్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ భరతమాత గర్వించదగే ముద్దుబిడ్డ అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు ఏర్పుల నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి ఏర్పుల లక్ష్మీనారాయణ, అడ్వైజర్ గుంగూర్ అశోక్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

- మంత్రి శ్రీధర్ బాబును గ్రేటర్ ఎమ్మెల్యేలతో కలిసి వినతి పత్రం అందజేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్ హైదరాబాద్:**

ఉప్పల్ నియోజవర్గ అభివృద్ధికి సహకరించి నిధులను కేటాయించాలని జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్ బాబుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి వినతపత్రం అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించిన మంత్రి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరిక మేరకు ఉప్పల్ నియోజకవర్గానికి నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ లు సుధీర్ రెడ్డి, గోపీనాథ్ , కృష్ణారావు, వివేకానంద గౌడ్, మర్రి రాజశేఖర్ రెడ్డి, అరిక పూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

